విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 17, జూలై 2025

అక్రమ వాహనాలను అరికట్టకుంటే ఆర్టీవో కార్యాలయ ముట్టడి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నుంచి అనంతపురం అనంతపురం నుంచి ఉరవకొండకు ఎలాంటి అనుమతులు లేకుండా తిరుగుతున్న వాహనాలను అరికట్టకపోతే ఆర్టీవో కార్యాలయం ముట్టడిస్తామని ప్రైవేట్ వాహనాల డ్రైవర్లు, ఓనర్లు తెలిపారు. బుధవారం ఉరవకొండలో వారు తమ వాహనాలను నిలబెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపుగా 30 ఇట్టిగా, సిఎన్జి వాహనాలు ప్రయాణికులను ఎక్కించుకొని తిరుగుతున్నాయని వీటిని అరికట్టాలని గత నెల 16వ తేదీన ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ కు ఆర్ఎం మరియు డిటిసి కి కూడా ఫిర్యాదు చేశామని. అయినప్పటికీ కూడా వారు వాహనాలను అరికట్టడంలో విఫలమయ్యారన్నారు. ఈ వాహనాలు తిరగడం వల్ల ఉరవకొండలో ప్రైవేట్ వాహనాల డ్రైవర్లు మరియు ఓనర్లు బాడుగులు లేక ఇబ్బందికి గురవుతున్నామని రోడ్డు టాక్స్ లు కూడా కట్టలేక పోతున్నామని కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని వారు వాపోయారు. దీనివల్ల ఆర్టీసీకి కూడా పెద్ద ఎత్తున ఆదాయానికి గండి పడుతుందని తెలిపారు. ఆర్టీసీ మరియు జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమంగా తిరుగుతున్న ఈ వాహనాలను అరికట్టాలని లేనిపక్షంలో ఆర్టీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు తెలిపారు.

అర్హులైన పేదలకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలి

- 600 మంది ఇంటి స్థలాలకు అర్జీల అందజేత

విశాలాంధ్ర-పామిడి : పామిడి తాహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, టిడ్కో ఇల్లు రద్దుచేసి, మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని సిపిఐ పార్టీ నాయకులు పామిడిలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. తహసీల్దార్ షర్మిలాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రహీం హాజరై మాట్లాడుతూ అర్హులైన పేదలకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని మూడు దఫాలుగా 600 ఇంటి స్థలాల అర్జీలు సచివాలయం, ఎమ్మార్వో కార్యాలయాలకు వ్యక్తిగత అర్జీలు ఇచ్చామని, అర్హులను పరిశీలించడంలో సచివాలయ కార్యదర్శిలు, గత ఎమ్మార్వో పెడి చెవిన పెట్టడం వలన.... ఈ రోజు తిరిగి వ్యక్తిగత ఆర్జీలతో మండల తాహసిల్దారు వ్యక్తిగత అర్జీలు సమర్పించామన్నారు. నాయకులు మాట్లాడుతూ తమ పనులు వదిలి, ఇంటి యందు పెద్దలు ఆరోగ్యము బాగా లేకున్నా సొంత గూడు కోసం తాహసిల్దారు కార్యాలయం కు రావడం జరిగింది. ఈసారైనా అర్హులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని.. ఒక ప్రక్కన చంద్రబాబు నాయుడు గారు మూడు సెంట్ల స్థలాలు ఇస్తామని చెప్తున్నారు. అమలుపరిచే దాంట్లో కింద స్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు . ఉదాహరణకు ఐదవ సచివాలయం అడ్మిన్ నాగరాజు గారు సంవత్సరం కాలం ఇంటి స్థలాల అర్జీలను దగ్గర పెట్టుకుని, అనంతరం నేను ట్రాన్స్ఫర్ అవుతున్న మీ సీపీఐ పార్టీ తరఫున ఇచ్చిన అర్జీలను వెనక్కి తీసుకోమని చెప్పి. ట్రాన్స్ఫర్ లో వెళ్ళిపోవడం జరిగింది. మరి ఇచ్చిన అర్జీలోని బుట్ట దాఖలు చేయడం ప్రజలను మోసం చేయడం జరిగింది. ప్రజలకు మేలు చేస్తానని హామీల పలికి ఉద్యోగాలు సాధించుకొని ఈరోజు పేద ప్రజల పక్షాన నిలవకుండా, అధికార పార్టీలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఇటువంటి వారిపై తగు చర్య తీసుకోవాలని అర్హులైన అందరికి కూడా మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో చౌడప్ప ఇమామ్, ఆనంద్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు వేయడంతో కూటమి ప్రభుత్వం విఫలం..

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : తొలి అడుగులో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితి కనిపించలేదా అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ప్రశ్నించారు. బ్రహ్మసముద్రం మండలం ముద్దులాపురంలో బుధవారం జరిగిన సిపిఐ శాఖ మహాసభలో. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు మండల కార్యదర్శి నాగరాజు నాయక్ తో కలిసి గోపాల్ మాట్లాడారు. బ్రహ్మసముద్రం మండలంలో రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉన్నది అన్నారు. కళ్యాణదుర్గం కన్నేపల్లి రోడ్డు కోసం సిపిఐ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేశామని, ఇప్పటికీ తారు రోడ్డు వేసిన పాపాన పోలేదన్నారు. ముద్దలాపురం నుండి రాయలప్పదొడ్డి కి వెళ్ళు రహదారి సమస్యను పరిష్కరించడంలో అధికారులు ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారు అని తక్షణం రోడ్డు సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలోకి కొండల నుండి వంక నీరు వచ్చి ఇళ్లలో చేరుతుందని, నీళ్లు గ్రామంలోకి రాకుండా శాశ్విత పరిష్కారం చూపాలన్నారు. శాఖ మహాసభలో పై సమస్యలు పరిష్కారం కోసం తీర్మానాలు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు శాఖ కార్యదర్శిగా ప్రకాష్ సహాయ కార్యదర్శిగా శివశంకర్ 15 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, ఈరన్న, నాగభూషణ, నాగరాజు, గాట్ ఈరన్న, శాంతమ్మ, హనుమక్క, రామాంజనే యులు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

యాడికి కాలువను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పెద్ద వడుగూరు ప్రధాన కాలువ నుండి యాడికి బ్రాంచి కెనాల్ వరకు పూడికతీత, ముళ్లపొదల తొలిగింపు పనులను బుధవారం పరిశీలించారు. ఈ పూడిక తీత ద్వారా పెద్ద వడుగూరు కాలువ నుండి క్రిష్టిపాడు హెడ్ రెగ్యులేటర్, రాయలచెరువు చెరువు, యాడికి మండలంలోని వ్యవసాయ ఆధారిత భూగర్భ జలాలు పెరుగుతాయని ముందుగానే గ్రహించి ఈ పనులను తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి దాదాపు 20 లక్షల తన సొంత నిధులతో పూర్తి చేయించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, రవికుమార్ రెడ్డి, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, పరిమి శ్రీహరి పాల్గొన్నారు.

దీపపు ఎరలు అమర్చుకోండి ..

విశాలాంధ్ర-శింగనమల: తొలకరి వర్షాలు పడిన వెంటనే పొలంలో దీపపు ఎరలను అమర్చుకోవడం ద్వారా పెంకు పురుగులు ద్రావణంలో పడి చనిపోతాయని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలిపారు. బుధవారం రాచేపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలోని ఇరువెందుల గ్రామ వేరుశనగ పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్, రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం కీటక విభాగం శాస్త్రవేత్త జాహ్నవి పరిశీలించారు. వేరుశనగ మే మొదటి వారంలో సాగు చేశామని, వేరు పురుగు ఉధృతి అధికంగా ఉందని రైతులు అధికారులకు తెలిపారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ వేరుపురుగు ఎక్కువగా తేలిక నేలల్లో కనిపిస్తాయని, మొక్కల వేర్లను తినివేయటం వలన మొక్కలు చనిపోతాయని.. పురుగు నివారణకు కార్బోఫురాన్ 3జి గుళికలు ఎకరాకు 10 కేజీలు లేదా ఫిప్రోనిల్ 0.3 శాతం 10 కిలోల చెప్పున మొక్కల మొదళ్ల దగ్గర గుంతలు చేసి వేయాలని తెలిపారు. కార్యక్రమంలో రాచేపల్లి, నలకం చెరువు రైతు సేవా కేంద్రం వ్యవసాయ సిబ్బంది, నాగ శేషు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత బాల నరేంద్రబాబు అంత్యక్రియలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాల నరేంద్రబాబు అంత్యక్రియలు బుధవారం కళ్యాణదుర్గంలో ఆయన అభిమానులు, కార్యకర్తల సమక్షంలో అశ్రునయనాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రఘువీరరెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి బాలా నరేంద్రబాబు చేసిన కృషిని, కళ్యాణదుర్గం పట్టణ అభివృద్ధిలో ఉప సర్పంచిగా చేసిన కృషిని కొనియాడారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని రఘువీరారెడ్డి భరోసా కల్పించారు. స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు, టిడిపి, వైసీపీ, కాంగ్రెస్ నాయకులు నివాళి అర్పించారు.

మెలకువలతో పంటలు పండించాలి

విశాలాంధ్ర-రాప్తాడు : ఖరీఫ్ సీజన్లో వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలతో పంటలు పండించాలని ఏఓ కృష్ణచైతన్య సూచించారు. బుధవారం మండలంలోని యం.చెర్లోపల్లి, గొల్లపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వేరుశనగ, కంది, వరి యాజమాన్య పద్ధతులు నివారణ గురించి తెలియజేశారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ ఈకేవైసీ పెండింగ్ ఉన్న రైతులు, పెండింగ్ జాబితాలో రైతులు రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రంజిత ఎంపీఈఓలు రాజు ,పద్మావతి గొల్లపల్లి, చెర్లోపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా అశ్వర్థ నాయుడు

విశాలాంధ్ర-పామిడి: మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా బుధవారం డిప్యూటీ ఎంపీడీవో అస్వర్తనాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈయన నిన్నటి వరకు పామిడి ఏపన్ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నాణ్యతమైన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని మండలం అభివృద్ధి లక్ష్మని అవకతవకలకు జరగకుండా చూస్తానన్నారు.

సమాన పనికి సమాన వేతనమివ్వాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నాలుగవ రోజు సమ్మె నిర్వహించారు. అనంతరం కార్మికులు శిబిరం వద్ద నుండి మూలంపుల్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, మనవహారం చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు క్యాటగిరీ వారిగా గుర్తింపును కల్పించి, జీవో నంబర్ 36 ప్రకారం సరైన వేతనాలను ప్రభుత్వం ఇవ్వాలన్నారు. జీవో నంబర్ 15, 16 లలో సవరణలు చేసి, కార్మికులకు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం75 వేలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసారి చట్టబద్ధమైన న్యాయం పొందే వరకు సమ్మె ఆగదన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు రామాంజనేయులు, నాగరాజు, శ్రీరాములు, జుబేర్, మహబూబ్ బాషా, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు స్కూల్ పై చర్యలు తీసుకోవాలని బుధవారం విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో డీడీఓ ప్రసాద్ బాబును కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ నాయకులు పురుషోత్తం మాట్లాడుతూ ఫీజులు తదితర స్టేషనరీలు పేరుతో విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు దోపిడీ చేస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

కామ్రేడ్ రామిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

సంతాప సభలో సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-యాడికి : పెద్దవడుగూరు మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయం లో బుధవారం సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో కామ్రేడ్ రామిరెడ్డి సంతాప సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ రామి రెడ్డి సీపీఐకి ఆకర్షితులై 1976 సంవత్సరంలో పార్టీ సభ్యత్వం స్వీకరించి మండలంలోని గ్రామాల్లో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని, నిత్యం ప్రజా సమస్యలు, రైతాంగ, కార్మిక కూలీల సమస్యల పైన అనేక పోరాటాలు చేసి ప్రజల మన్న లను పొందారు. 1995 సంవత్సరంలో పెద్దవ డుగూరు సర్పంచ్ ఎన్నికలలో సీపీఐ అభ్యర్థిగా ఏ పార్టీతో పొత్తు లేకుండా ప్రజాబలంతో పోటీ చేసి ఘన విజయం సాధించారు. 1995 నుండీ 2000 సం? వరకు పెద్దవ డుగూరు సర్పంచ్ గా పని చేస్తూ పెద్దవడుగూరు గ్రామ అభివృద్ధికి నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తూ పెద్దవడుగూరు గ్రామపంచాయతీ. ప్రజలు మన్నలను పొందారు. మండలంలోని పెత్తందార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పెత్తందారుల కుట్ర కేసులో భాగంగా ఏడు సంవత్సరాల జైలు జీవితం కూడా గడిపారు. రామిరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, లింగన్న హుస్సేన్ పీరా, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి సిపిఐ నాయకులు రంగస్వామి, దౌలాసాబ్, నారాయణస్వామి, ఈశ్వరప్ప సుధాకర్‌రెడ్డి, సుధాకర్ గౌడ్, ఓం నారాయణ, అంజి, నాగేంద్ర శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఫార్సు ఉన్న వారికే మోడల్ స్కూల్‌లో సీట్లు

- విచారణ జరిపి న్యాయం చేయండి
- తహసీల్దార్‌కు ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతి..

విశాలాంధ్ర-రాయదుర్గం : ఏపీ మోడల్ స్కూల్ అక్రమ సీట్లపై విచారణ చేయాలని కోరుతూ రాయదుర్గం తహసిల్దార్ నాగరాజుకు బుధవారం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్. అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు రాయదుర్గం తాలూక అధ్యక్షుడు శశికుమార్ మాట్లాడుతూ మంచి ఉన్నత విద్యను అందించే విధంగా ఉండాలని రాయదుర్గం పట్టణంలో ప్రభుత్వం మోడల్ స్కూల్‌ను స్థాపించిన ప్పటి మంచి ఫలితాలను సాధిస్తున్నదని.. అయితే ఈ స్కూల్లో పారదర్శకంగా ఎగ్జామ్స్ నిర్వహించి అర్హత సాధించిన విద్యార్థులకే సీట్లు కేటాయించా ల్సింది పోయి రాజకీయ ముఖ్య నాయకులకు ఆయా పాఠశాల టీచర్లకే ఇతరులకు 6, 7, 8, 9 తరగతుల సీట్లను కేటాయించారని మండిపడ్డారు. ఆ పాఠశాల ఎదుట సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వారిని ప్రశ్నిస్తే ఉపాధ్యాయులు నోరు మెదప లేదన్నారు. సీట్లు కేటాయించిన మెరిట్ జాబితాను బహిర్గతం చేయాలని కోరినా స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అక్రమ సీట్లపై విచారణ చేపట్టి తక్షణమే చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తరుణ్. మున్న. రామ్. తదితరులు పాల్గొన్నారు.

పీ4 కార్యక్రమ లక్ష్యాలను చేరుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : పీ4 కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని, ఇందులో మంచి ఫలితాలు రావాలంటే అధికారులు శ్రద్ధ పెట్టి మనసుతో పని చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జీరో పావర్టీ పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ ప్లానింగ్ శాఖ సమగ్ర టీం అధికారి సాయి సాత్విక్ పీ4 కార్యక్రమం, మార్గదర్శకుల రిజిస్ట్రేషన్, తదితర అంశాలపై నెలకొన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రభుత్వం జీరో పావర్టీ పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ప్రామాణికమైన డ్రైవ్ లాగా చేపడుతున్నారని, కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా 68,381 మంది బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, ఇందులో దాతలకు (మార్గదర్శకులకు) ఇప్పటివరకు 18,396 మందిని దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా 49,985 మంది బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఇందుకోసం మార్గదర్శకులను వేగంగా గుర్తించాలన్నారు. పీ4 కార్యక్రమం కింద మార్గదర్శకులు ఏం చేయాలి, ఈ కార్యక్రమం ఉద్దేశం ఏమిటి అనేదానిపై అవగాహన కల్పించాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ అశోక్ కుమార్, ఆర్డీఓ కేశవనాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పే నాయక్, రామ్మోహన్, మల్లికార్జునుడు, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వింటూ.. సహాయం చేస్తూ..!

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం : కంబదూరు మండలం రాంపురం, నూతిమడుగు, పాళ్లూరు ములకనూరు గ్రామాల్లో ఎమ్మెల్యే సురేంద్రబాబు పర్యటించారు. రాంపురం గ్రామంలో కిరాణా కొట్టు మహిళ దగ్గరకు వెళ్లి వ్యాపారం ఎలా ఉందని ఎమ్మెల్యే అడగ్గా, ఆర్థిక సమస్యలతో సరుకులు తీసుకో రాలేకపోతున్నానని, లాభం ఉండడం లేదని తెలిపింది. దీనికి చలించిన ఎమ్మెల్యే రూ.5000 అందించి ఇదే పెట్టుబడిగా సరుకులు తీసుకుని టర్నోవర్ చేసుకోవాలని సలహా ఇచ్చారు. ఇదే గ్రామంలో మరొక పేద కుటుంబం వర్షం వస్తే తమ ఇల్లు నిలువెల్లా కారుతుందని చూపించారు. స్పందించిన ఎమ్మెల్యే ఇంటి పైకప్పుకు రేకులు వేయించుకోవాలని దానికి అయ్యే ఖర్చు తాను భరిస్తానని భరోసా ఇచ్చారు. పాళ్లూరు గ్రామానికి చెందిన విద్యార్థిని తాను నర్సింగ్ చేయాలని ఆశతో ఉన్నానని, ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలపగా అనంతపురం అమెరికన్ నర్సింగ్ కాలేజీలో యాజమాన్యంతో మాట్లాడి మూడు సంవత్సరాల కోర్సు అయ్యే ఖర్చు తాను భరిస్తానని వెంటనే చేరాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి,వి మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ చౌదరి,టిడిపి మండల కన్వీనర్ శివన్న పాల్గొంటున్నారు.

ఏఐఎస్ఎఫ్ నాయకులపై కేసు కొట్టివేత

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం : విద్యారంగ సమస్యలను, ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 2019 సంవత్సరంలో చలో కలెక్టరేట్ కార్యక్రమంలో భాగంగా 29 మంది ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుల పైన ఒకటవ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు దాదాపు ఆరు సంత్సరాలు అనంతపురం కోర్టులో విచారణ కొనసాగింది. ఆందోళనకారులపై బటువంటి అభియోగం రుజువు కాలేదని ఈ కేసును కొట్టేస్తున్నట్లు బుధవారం కోర్టు తీర్పును వెలువరించింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు జాన్సన్ బాబు, కుల్లాయ్ స్వామి, చిరంజీవి, మనోహర తదితరులు కేసు నుంచి విముక్తి పొందారు. ఈ కేసును మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకుడు అడ్వకేట్ శ్రీను ఆరు సంవత్సరాల నుంచి వాదించినందుకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్, : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ఆధ్యక్షరాలు పద్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. జరిగిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యకలాపాలను సభ్యులకు చదివి వినిపిం చారు. అది విని వేల్లి పోయారు. గౌరవ వేతనం 21 నెలలు అందలేదని మంగళవారం బాయికట్ చేసిన ఎంపీటీసీ సభ్యులు బుధవారంకు వాయిదా వేసి సమావేశం జరిపించి 10 నెలల గౌరవ వేతం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. గౌరవ వేతనం పై ఉన్న ఆసక్తి మండలంలో ప్రజా సమస్యలపై చర్చించక పోవడం గమనార్హం. కోళగానహళ్లి ఎంపీటీసీ తిమ్మప్ప మాత్రమే కరెంట్ బిల్లులు పెంచి ప్రజలను నడ్డి విరిస్తున్నారని అన్నారు. ఎంఈఓ మల్లికార్జున తల్లికి వందనం పథకం కింద మం డలంలో 10102 మంది తల్లులు ఖాతలో పడిన నగదు వివరాలును సభ్యులకు వివరించారు.

ఓటరు జాబితా పక్కాగా ఉండాలి

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఎల్వోలు జాబితాను పారదర్శకంగా తయారు చేయాలని నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి రామ్మోహన్ సూచించారు. నియోజకవర్గంలోని బీఎల్ఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం అనంతపురం రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ముగిసింది. ఫారం-6, 7, 8, ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు సవరణపై అవగాహన కల్పించారు.

అక్రమ లే అవుట్లు వేసిన వారిపై చర్యలు తీసుకోండి..

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం, అధికారుల అనుమతులు లేకుండా అక్రమ లే అవుట్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ డివిజనల్ విజిలెన్స్ మానిరి టింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి కోరారు. బుధవారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గౌస్ సాహెబ్‌ను కలిసి 2014 నుంచి ఇప్పటివరకు ఉరవకొండ గ్రామపంచాయతీ పరిధిలో అగ్రికల్చరల్ భూమిని నాన్ అగ్రికల్చరల్ భూమిగా మార్చుకొని అక్రమ లేఔవుట్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన వారందరికీ కూడా నోటీసులు పంపాలన్నారు. ప్రజా ప్రయోజనాల కొరకు వదలాల్సిన స్థలాన్ని వదలకుండా అక్రమంగా లేఔట్లు వేసుకుని వ్యాపారాలు చేసుకున్నారని.. దీనివల్ల అక్రమ లేఅవుట్లులో స్థలాలు కొనుగోలు చేసిన వారు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఉరవకొండ పట్టణాభివృద్ధిపై మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి సారించారని ఆయన ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉరవకొండ పట్టణానికి తాగునీటిని అందించడానికి ఉదిరిప్పి కొండ నుంచి ఉరవకొండకు కొత్తగా పైప్ లైన్లు నిర్మించి పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యను మంత్రి పరిష్కరించారన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని, ప్లాస్టిక్ నిషేధం వాడకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆర్డీటీని పరిరక్షించండి..

కేంద్ర హోం మంత్రికి పోస్ట్ కార్డులు రాసిన విద్యార్థులు

పోస్ట్ కార్డు పంపుతున్న విద్యార్థులు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఆర్‌డీటీ సంస్థని పరిరక్షించాలని కోరుతూ బుధవారం ఉరవకొండలో విద్యార్థులు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు పోస్ట్ కార్డులు రాసి విజ్ఞప్తి చేశారు. దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు మీసగా గోపాల్ మరియు లత్తవరం మాజీ ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీటీని పరిరక్షించుకుందాం అనే నినాదంతో జిల్లాలో ఒక లక్ష పోస్ట్ కార్డులు రాయాలనే తలంపుతో అడ్వకేట్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్ కార్డులను, విద్యార్థిని విద్యార్థుల చేత వ్రాయించి పంపిస్తున్నట్లు తెలిపారు. ఆర్డిటికీ ఎఫ్.సి. ఆర్.ఏ ను పునరుద్ధించండి అనే నినాదంతో రిక్వెస్ట్ లెటర్ హోం అందరికీ పంపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చీకల గురికి మరెన్న తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాల తనిఖీ..

విశాలాంధ్ర-కణేకల్లు: మండలంలో కమీషనర్ డైరెక్టర్ వ్యవసాయం శాఖ వారి ఆదేశాల మేరకు కనేకల్ క్రాస్ లోని కోరమండల్ ఎంటర్ప్రైజెస్ దుకాణంలో సెంట్రల్ ఫర్టిలైజర్ స్క్వాడ్స్ ఎరువులు దుకాణాలను ఎస్ సాల్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు వారు ఎస్.నరేంద్ర భూపతి విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కర్నూల్ వారు, ఆర్.బాలు నాయక్ ఏవో టెక్నికల్ అనంతపురం వారు తనిఖీలు నిర్వహించారు. రిజిస్టర్లు స్టాక్ నిల్వలను పరిశీలించారు తదుపరి కనేకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోఎరువుల పంపిణీ తీరును స్టాక్ నిల్వలు పరిశీలించారు.

రైతులు తనిఖీ బృందం వారికి యూరియా కొరత ఉందని మనకు వరి సాగుకు యూరియా అవసరం ఉందని యూరియా నిల్వలను అధికంగా ఉంచాలని రైతులు బృందం వారిని కోరారు. దానికి బృందం వారు రైతులకు ఎటువంటి కొరత రాకుండా చూడాలని దుకాణదారులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఆర్ డి జగదీష్ బాబు పాల్గొన్నారు.

సౌర శక్తిలో మహిళలు కీలక పాత్ర పోషించాలి..

- మోడల్ గ్రామానికి ఒక కోటి రూపాయలతో ప్రోత్సాహం
- రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో- శ్రీ సత్యసాయి : సౌరశక్తిలో మహిళలే కీలక పాత్ర పోషించాలని, కాలుష్య రహిత మోడల్ గ్రామాల దిశగా అడుగులు వేయడానికి మహిళలు ముందడుగు వేయాలని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంయుక్తంగా పిలుపునిచ్చారు.

బుధవారం లేపాక్షి రోడ్డు, శ్రీకంఠాపురం జేవీస్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సబ్సిడీ పథకంపై అవగాహన సదస్సును కలెక్టర్ టి.ఎస్.చేతన్‌తో కలసి మంత్రి అనగాని సత్యప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకంలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ఒక కోటి ఇళ్ల మీద రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏ గ్రామంలో అయితే వేగంగా అన్ని ఇళ్ళమీద రూఫ్ టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకుంటే ఆ గ్రామానికి ఒక కోటి రూపాయల ఫండ్‌ను అందిస్తామన్నారు. దీంతో ఆ గ్రామాన్ని అన్ని విధాలా సమగ్రాభివృద్ధి చేసి ఒక మోడెల్ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుతోఆ గ్రామం కాలుష్య రహిత గ్రామంగా తీర్చిదిద్దవచ్చునన్నారు.

సోలార్ ఏర్పాటు వల్ల విద్యుత్తు బిల్లు తగ్గుతుందని తెలిపారు. 3 కిలోవాట్ల సోలార్‌ను ఏర్పాటు చేసుకుంటే రూ.2.10 లక్షలు అవుతుందని, ఇందులో పొదుపు సంఘాల్లో ఉన్న మీకు రూ.1.12 లక్షలు బ్యాంకు రుణాన్ని అందిస్తుందని, సబ్సిడీ రూ.70 వేలు వస్తుందన్నారు. లబ్ధిదారుని వాటా కేవలం రూ.20వేలే అన్నారు. మీ ఇంటి వాడుకకు పోగా మిగిలిన సౌర విద్యుత్తును ప్రభుత్వానికి అమ్ముకోవచ్చునన్నారు. మున్సిపల్ చైర్మన్ రమేష్, పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్, మున్సిపల్ కమీషనర్ మల్లిఖార్జున, డిఆర్డీఏ పీడి నర్సయ్య, డీపీవో సమత, ఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజలే రథసారథులు

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రభుత్వ అభివృద్ధిలో ప్రజలే రథసారదులుగా నిలుస్తారని జిల్లా ఇన్చార్జ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం బిశలమానంపల్లిలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తొలి అడుగు కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి పిల్లల విద్యపై అరా తీశారు. అనంతరం గ్రామంలోని రచ్చ బండ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వయంగా తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం వల్ల రాష్ట్రం 20 సంవత్సరాలు అభివృద్ధి వెనక్కి వెళ్లిందని అప్పులో ముంచేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వెంకటాపురం రోడ్డుకు 4 కోట్ల నిధులు కేటాయించి ప్రయాణం శుభం చేశారన్నారు. ఎంపీ బికే పార్థసారథి జగన్ హంద్రీనీవా జలాలకు కాలువ మరమ్మతులకు ఐదు సంవత్సరాలలో ఒక్క రూపాయి ఇవ్వలేదని రాయల సీమను భవిష్యత్తులో ఎన్నో పరిశ్రమలు సంక్షేమం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని తెలిపారు. టీడీపీ అధ్యక్షుడు అంజన్నప్ప కోఆర్డినేటర్ శ్రీనివాసరావు గ్రీన్ పార్క్ నాగరాజు మంగేష్ మాజీ ఎంపీపీ ఆనంద్ సూర్యప్రకాష్ మారుతి ప్రసాద్ పులమతి అశ్వత్ నారాయణ పాల్గొన్నారు.

నీటి సరఫరా కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలి

- కార్మికుల సమ్మెకు మద్దతు పలికిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-మడిగుబ్బ : తమకు రావలసిన 10 నెలల జీతాలు వెంటనే చెల్లించాలని గతవారం రోజులుగా విధులు బహిష్కరించి ముదిగుబ్బలోని పంపు హౌస్ వద్ద సమ్మె చేస్తున్న గ్రామీణ నీటి సరఫరా కార్మికులకు బుధవారం సిపిఐ మండల కార్యదర్శి చల్ల శ్రీనివాసులు, లింగుట్ల వెంకటరాముడు మద్దతు తెలిపిపి కార్మికులతో కలసి పంపు హౌస్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన తాగునీటి సరఫరా కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదన్నారు, ముఖ్యంగా ఆర్డబ్ల్యూఎస్ కార్మికులకు సుమారు పది నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారు కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులను జీతాలు ఇవ్వాలని తరచూ అభ్యర్థిస్తున్న ప్రయోజనం లేకుండా పోవడంతో గత్యంతరం లేక వారు సమ్మెకు దిగాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు, గత ఐదారేళ్ల నుంచి కార్మికులు తమ జీతాలు కోసం తరచూ సమ్మెలు చేయడం, రోడ్లెక్కి ఆందోళన చేపట్టాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ఆర్‌డబ్ల్యూఎస్ కార్మికులకు రావలసిన పది నెలల వేతనాలు సత్యసాయి కార్మికులు కావాల్సిన 4 నెలల జీతాలు వెంటనే చెల్లించి కార్మికులు సమ్మె విరమింప చేసి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టి జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు

పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-గుడిబండ : మండల పరిధిలోని హీరేతుర్పి, కుంభరనాగేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వీర నరేష్.. రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి మొక్క జొన్నకు కత్తెర పరుగు ఆశించిందని ఎకరాకు 100 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ అనే మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈనెల 17, 18వ తేదీ మంచి పదునైన వర్షపాత సూచన కలదని వేరుశెనగ, కంది పంటలను సాగు చేయొచ్చని తెలిపారు. వేరుశనగ ఎకరాకు 60 కేజీల విత్తనం ఉపయోగించాలని కిలో విత్తనానికి 2 ఎంఎల్ కాన్ఫిడెర్ అనే మందును కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. దీనివల్ల వేరు పురుగు మొదలు కొళ్లు వైరస్ తెగులును మొదటి 30 రోజులు నివారిం చుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మంజుల, శారద, రైతు సేవ అధికారులు జ్యోతి, ప్రకృతి సేద్య విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తాం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

విశాలాంధ్ర-కొత్త చెరువు: అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమని, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. మండలం పరిధిలోని బైరాపురం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వాటి అమలు తీరును తెలుసుకునేందుకే స్థానిక ఎమ్మెల్యేలు ప్రజల వద్దకు రావడం జరిగిందని తెలిపారు. అర్హులై ఉండి ఇంకా సంక్షేమ పథకాలు రాని లబ్ధిదారులు ఉంటే అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్థానికంగా ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, సిసి రోడ్లు,రైతులకు రెవిన్యూ సమస్యలు, ప్రజలకు సంబంధించిన ఇతర సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. జగన్ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో పూర్తిగా అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో పరిశ్రమలు ఈ రాష్ట్రం నుంచి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఇప్పుడిప్పుడే ఏపీలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఐదేళ్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసి సుమారు 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో ఏర్పాటు కావడం అభినందనీయమని అన్నారు.

ఘనంగా సీపీఐ మహాసభలు

ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య

విశాలాంధ్ర-కనగానపల్లి: కనగానపల్లి మండలం లో సిపిఐ 2. వ మహాసభ గ్రామంలో ఆర్డిటి పాఠశాల నందు సిపిఐ నాయకులతో కలిసి మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్,ఏపీ రైతు సంఘం ట్రెజరర్ అన్నగిరి కాటమయ్య,జిల్లా రైతు సంఘం కార్యదర్శి బెల్లం మహాదేవ్, హాజరుకావడమైనది నూతన కమిటీగా కనగానపల్లి మండల కార్యదర్శి మేడం బాలరాజు సహాయ కార్యదర్శిగా బాలకొండ మల్లికార్జున, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-ధర్మవరం : మండల కేంద్రంలోని కోరమండల్ ఇంటర్నేషనల్ ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తనిఖీ చేయడం జరిగింది. అనుమతులు లేని క్రియాజన్ అగ్రీ అండ్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కు సంబంధించిన రూ .154354 /- విలువ గల 142 బస్తాల ఎఫ్20 ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది అని వారి తెలిపారు. అలాగే ఐదు రకాల ఎరువులకు సంబంధించిన నమూనాలు సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపడం జరిగింది అని తెలిపారు.స్టాకు, ధరల పట్టిక రోజు అప్డేట్ చేయవలసిందిగా, అమ్మకాలకు సంబంధించి రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాల్సిందిగా సూచించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టోర్ ఇన్చార్జ్ మహేష్, సిబ్బంది కృష్ణారెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని చిన్నూరు రోడ్డు పోవు ముళ్ళ చెట్లలో రాబడిన సమాచారం మేరకు బయలు ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారంతో దాడి చేసి ఎనిమిది మంది పేకాటరాయులను అరెస్టు చేయడం జరిగిందని వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. అనంతరం వారి వద్ద ఉన్న రూ.16,200 లను, పేకాట ముక్కులను స్వాధీనం చేసుకొని, సీజ్ చేయడం జరిగిందన్నారు. తదుపరి కేసు నమోదు చేసినట్లు వారు తెలిపార్శు

బోనాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మేడాపురం రోడ్డు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ పురమునందు కొలువైన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి తల్లి బోనాల కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు నాయనా గారి నరసింహారెడ్డి, నాయనా గారి జయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ సోమవారం శ్రీ లక్ష్మీ చెన్న కేశవపురంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అంగరంగ వైభవముగా పుష్పక పల్లకిలో అమ్మవారి ఊరేగింపు మహోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇదే రోజు ఉదయం 8 గంటలకు ముత్యాలమ్మ తల్లి బోనాల సమర్పణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ముందు బాగాన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల కోసం జీతాల పెంపు. సంక్షేమ పథకాల అమలు. తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు, మున్సిపల్ ఇంజనీరింగ్ రెగ్యులర్ కార్మికులు, మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల కమిటీలు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ మేరకు సిఐటియు మండల కో కన్వీనర్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ మేము అధికారంలోకి వస్తే 25 వేల రూపాయల జీతం ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇంజనీరింగ్ కార్మికులు కోరుతున్న విధంగా జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలని, ఇంజనీరింగ్ కార్మికుల నైపుణ్యానికి అనుగుణంగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్రంగా కార్మికులు నష్టపోతున్నారని, నిత్యవసర సరుకులు ధరలు, కరెంటు చార్జీలు, తదితర భారాలు మోయలేక వారి కుటుంబాలు అర్ధా ఆకలితో గడుపుతున్నాయని తెలిపారు.కార్మికులు సమ్మెలో పాల్గొనడం వలన, మంచినీరు అందక ఇబ్బంది పడుతున్న పట్టణప్రజానీకం, పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం సమ్మె యధాతథం కార్మికుల న్యాయమైన డిమాండ్లు తీరేదాకా ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె కొనసాగిస్తుందని తెలిపారు. వీరితో పాటు ఈనెల 18వ తారీకు నుండి, అడిషనల్, పారిశుద్ధ్య కార్మికులు ధర్మవరం మున్సిపాలిటీ నుండి పూర్తి మద్దతుగా సమ్మె చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ రెగ్యులర్ కార్మిక సంఘం నాయకులు ఓబుళపతి, లింగరాజు, చిన్నూరు హరి, రామాంజనేయులు, బొగ్గు నాగరాజు, జయ కృష్ణ, పారిశుద్ధ కార్మిక సంఘం నాయకులు, ఏం బాబు, ఆది, వెంకటరాముడు, చెన్నకేశవులు, తదితర కార్మికుల పాల్గొన్నారు.

పేదలకు, చేనేతలకు ఇంటి స్థలం, ఇళ్లు ఇవ్వాలి

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం నియోజకవర్గంలో అర్హులైన పేదలకు, చేనేతలకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇచ్చే బాధ్యత మనదేనని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డి.ఈ శంకర్ లాల్, ఏ.ఈ చిరంజీవి, మున్సిపల్ ఆర్.ఐ శివకుమార్, టిపిఓ అలివేలమ్మ, విజయ భాస్కర్, టిడ్కోప్రతినిధి తిరుమని, రాజేష్, ఇన్‌ఛార్జి తహసీల్దార్ సురేష్, వీఆర్వో రవి మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా మంత్రి సత్యకుమార్ చేపట్టిన పాదయాత్రలో గత 15రోజులుగా తాను నిర్వహిస్తున్న సుపరిపాలన కార్యక్రమాల్లో వచ్చిన ఫిర్యాదులు, విజ్ఞప్తుల మీద చర్చించారు. ప్రధానంగా చాలా మంది ఇళ్ల పట్టాలు లేవని, ఇళ్ల మంజూరుకి సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా వచ్చాయని.. వీటిన్నింటినీ పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలు రద్దు చేయడం, కొత్తగా ఇచ్చిన వాటికి సంబంధించిన స్థలాలు చూపకపోవడం, పేదల ఇళ్ల స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం వంటివి ఎన్నో ఉన్నాయన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బేస్ లెవల్ వరకు పూర్తైన ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో మరోసారి పరిశీలించి అర్హత ఉన్న వారి జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు.

కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య..

విశాలాంధ్ర-గుడిబండ : మండల పరిధిలోని బాలేపల్లి గ్రామానికి చెందిన దళిత రామలింగప్ప కుమారుడు మంజునాథ్ వయస్సు 30 కడుపు నొప్పి తట్టుకోలేక మంగళవారం రాత్రి తన ఇంట్లో వారందరూ నిద్రిస్తున్న సమయంలో కడుపునొప్పి తాళలేక స్టోర్ రూమ్ లో గల దూలానికి ఉరివేసుకొని మృతి చెందాదని తండ్రి రామలింగప్ప గుడిబండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ రాజకుల్లాయప్ప సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన మంజునాథ్ మృతదేహాన్ని పంచనామాలకు కోసం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఏఎస్ఐ రమణ పాల్గొన్నారు.

బాధ్యతగా పని చేస్తా...

విశాలాంధ్ర-చిలమత్తూరు: సోమగట్ట పంచాయతీ సింగిల్ విండో అధ్యక్షులుగా భయపరెడ్డిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతగా పనిచేస్తానని, నాపై నమ్మకం ఉంచి సింగిల్ విండో అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే బాలయ్యకు, మండల నాయకులకు, సోమగట్ట పంచాయితీ నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని బలోపేతం చేసి రైతులకు అందుబాటులో ఉండి నా వంతు సేవలు అందిస్తానని తెలిపారు.

నేడు పంచాయతీ అభివృద్ధి సూచిక 2.0పై సమావేశం

విశాలాంధ్ర-నంబులపూలకుంట : స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ అభివృద్ధి సూచిక 2.0 పై గురువారం అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆర్.పార్థసారథి తెలిపారు. గ్రామ పంచాయతీల సామాజిక, ఆర్థిక,మౌలిక సదుపాయాలు, పర్యావరణ అభివృద్ధిపై కార్యాచరణ, గతంలో కంటే ఎంత అభివృద్ధి అనే పురోగతిని ఈ సమావేశంలో అంచనా వేయబడుతుందని తెలిపారు. కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొనాలని ఆదేశించారు.

ఇస్లాపురం సింగల్ విండో ప్రెసిడెంట్‌గా పోతిరెడ్డి

విశాలాంధ్ర-పెనుకొండ: మండలానికి ఇస్లాపురం సింగల్ విండో ప్రెసిడెంట్ గా మండలానికి చెందిన పోతిరెడ్డి బుధవారం సింగల్ విండో కార్యాలయం నందు బాధ్యతలను చేపట్టారు మరో ఇద్దరిని డైరెక్టర్లుగా ప్రభుత్వము నియమించింది గుటూరుకు చెందిన ఆదిశేషు నాగలూరు గ్రామానికి చెందిన గోపాల్, నియమించగా వారు కార్యాలయంలో వారి చేత సింగల్ బింద సీఈవో ప్రమాణస్వీకారం చేయించారు, ఆయన ప్రమాణ స్వీకారానికి పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు, మాజీ ఎంపీపీ చిన్న వెంకటరాముడు, కన్వీనర్ ప్రసాద్, త్రివేంద్ర, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, రామకృష్ణ, నాగరాజు, వాసుదేవ రెడ్డి, గోపాల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏను కొనసాగించాలి

గోరంట్లలో విద్యార్థుల పోస్టు కార్డు ఉద్యమం..

విశాలాంధ్ర-గోరంట్ల : ఉమ్మడి జిల్లాలో ఆర్డిటీ సంస్థకు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎఫ్ సీ ఆర్ ఏ ను కొనసాగించాలని ఆర్డిటీ అభిమాన సంఘం ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలో బుధవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలవిద్యార్థులు ర్యాలీగా తపాలా కార్యాలయం వరకు చేసుకొని నినాదాలు చేస్తూ...1600 పోస్ట్ కార్డులు పోస్ట్ బాక్సులో వేసి పోస్ట్ కార్డ్ ఉద్యమం నిర్వ హించారు,అలాగే కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆర్డిటీ సంస్థకు సహాయ సహ కారాలు అందజేయా లన్నారు. పెండింగ్‌లో పెట్టిన ఎఫ్‌సిఆర్‌ఏను అమలు చేయాలని కోరారు. మండలంలో ఎన్నో పాఠశాలలు, ఇండ్లు, కమ్యూనిటీ భవనాలతో పాటు విద్యార్థులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని గుర్తుచేశారు. వెంటనే ఆర్డీటి సంస్థకు పునరుద్దరించాలన్నారు, కార్యక్రమంలో ఆర్డిటీ అభిమాన సంఘం నాయకులు సుదర్శన్ నాయుడు,నటరాజు, చంద్ర మోహన్‌తో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మధ్యవర్తిత్వం దేశం కోసం కార్యక్రమం

విశాలాంధ్ర-ధర్మవరం : ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో జిల్లా జడ్జి ఆదేశాల మేరకు పట్టణంలోని కోర్టు వారు మధ్యవర్తిత్వం దేశం కోసం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం 90 రోజుల స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నిర్వహించడం జరిగిందని సీనియర్ డివిజన్ జడ్జి వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం పట్టణంలో ర్యాలీని కూడా నిర్వహిం చైర్మన్ మండల న్యాయ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ర్యాలీలో జూనియర్ డివిజన్ జడ్జి నందిని, న్యాయవాదులు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కక్షిదారులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మధ్య వర్తిత్వం ద్వారా ప్రజలు శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఎలాంటి ఒత్తిడి గాని పక్షపాతం గాని ఉండదని న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడంలో ప్రజలు ,ప్రజా సంఘాలు ,ప్రభుత్వ ఉద్యోగులు,, ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కొరకు ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రజల క్షేమం కొరకు, సమాజ శ్రేయస్సు కొరకు, న్యాయవాదులు, సామాజిక ఇంజనీర్లు సోషల్ ఇంజనీర్లుగా సేవలు చేయాలని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా పాత్రికేయులు కూడా మరింత సమాచారాన్ని ప్రజలకు అందజేయాలని తెలిపారు.

మై టీడీపీ యాప్‌లో సంక్షేమం నమోదు

విశాలాంధ్ర-పెనుకొండ: మున్సిపాలిటీ లోని ఇస్లాపురం గ్రామం1 వార్డు 170 బూత్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ పథకాలు అమలు, ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకొని ఇంటింటా మై టిడిపి యాప్ ద్వారా నమోదు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, మంత్రి సవితమ్మ చేస్తున్న, చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. పెనుకొండ మున్సిపాలిటీ కన్వీనర్ శ్రీరాములు, కౌన్సిలర్ హనుమంతు , క్లస్టర్ కో ఆర్డినేటర్ శ్రీహరి, బూత్ ఇన్‌చార్జిలు సురేష్, పవన్, హనుమన్న,దుద్దేబండ శ్రీరాములు 1 వ వార్డు 170 బూత్ నందు 400 కుటుంబాలకు గానూ 280 కుటుంబాలను ఇంటింటా కలిసి మై టిడిపి యాప్‌లో నమోదు చేశారు.

ఆకట్టుకున్న గ్రీన్ డే వేడుకలు..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని వంశీకృష్ణ నోబెల్ స్కూల్‌లో గో గ్రీన్ గోక్లీన్ ప్రోగ్రాంలో భాగంగా ప్రీప్రైమరీ నుండి రెండవ తరగతి విద్యార్థులకు గ్రీన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ బిరే గోపాలకృష్ణ మాట్లాడుతూ "గ్రీన్ కలర్‌కు ఉన్న ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. అలాగే పాఠశాల కరెస్పాండంట్ వంశీకృష్ణ పిల్లలకు మన జీవన కాలంలో పచ్చదనం, కూరగాయలు మొక్కలు ప్రాముఖ్యతను వివరించారు. చెట్లను నాటి పచ్చదనాన్ని మరింత పెంచాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిల్లలు ఆకుపచ్చ రంగు వస్త్రాలు ధరించి వివిధ ఆకుపచ్చ వస్తువులను ప్రదర్శించి వాటి ఉపయోగాలు తెలియజేసారు. కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ శిరీష, ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ రెడ్డి, డీన్ పోతలయ్య, మారుతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు ట్రస్టుకు ప్రభుత్వం స్థల కేటాయింపుపై హర్షం..

విశాలాంధ్ర-బుక్కపట్నం : రాజధాని అమరావతిలో అమర జీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్‌కు సిఆర్‌టిఏ స్థలాన్ని కేటాయించడంపై ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ మేరకు శాఖమూరు పార్కులో 6.8 ఎకరాల స్థలాన్ని కేటాయించిన భూ కేటాయింపు పత్రాలను పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు దుండి రాకేష్ స్వీకరించారు. అదేవిధంగా58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంతో పాటు స్మృతి వనాన్ని, ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ట్రస్ట్ కోసం భూమిని కేటాయించడం పట్ల అధ్యక్షులు రాకేష్, ప్రశాంత్ కుమారులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులను గుర్తించి, అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం వృధా కాకుండా, కూటమి ప్రభుత్వం గుర్తించడంపై ఆర్య వైశ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎస్సీలు అంటే అంత చులకనా..?



విశాలాంధ్ర-ధర్మవరం: ఎస్సీలు అంటే అంత చులకనా..? దప్పు కొట్టకపోతే ఎస్సీలను కొడతారా.. ఇదేమి న్యాయం అని ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప అన్నారు. బుధవారం మాట్లాడుతూ మండల పరిధిలోని సుబ్బారావుపేట గ్రామంలో మొహర్రం పండుగ సందర్భంగా అగ్ర కులస్తులు ఎస్సీ కులస్తులపైన దాడి ఘటన చేయడం అన్యాయమని తెలిపారు. దేశములో, రాష్ట్రంలో ఎక్కడ చూసినా సరే పోలీసు వారు ఎవరూ చూస్తూ ఊరుకోరన్నారు. మాదిగ కులంలో పుట్టినా కూడా ఆత్మగౌరవానికి ఏ మాత్రము తక్కువ ఉండదని తెలిపారు. కులం పేరుతో దూషించడం చాలా దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ఎవరు ఏ తప్పుచేసినా శిక్షకు అర్హులే అన్నారు. ఎవరైతే ఘటనకు పాల్పడిన వ్యక్తులను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీలు ఊర్లోకి రాకుండా ముళ్ళకంపలు రోడ్డుగా అడ్డంగా వేయడం సరైన పద్ధతి కాదు అని చెప్పారు. గ్రామాలలో నీటి సమస్య మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించకపోతే మేమే విరాళాలతో బోరు వేయించుకుం టామని తెలిపారు. కార్యక్రమంలో ఆదినారాయణ ,కేసగాళ్ల వెంకటేష్, మాల్యవంతం రాంప్రసాద్, సాకే కుల్లాయప్ప, సాకే వినయ్ కుమార్, షాకే రామకృష్ణ, సుబ్బారావుపేట ఎస్సీ ప్రజలు పాల్గొన్నారు.

మిట్టపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-ఓడిసి రూరల్ : మిట్టపల్లి రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్నీ బుధవారం నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సనవుల్ల, మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ మహమ్మద్ ఆర్‌బికే సిబ్బంది పవన్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఎక్కువగా ఎలా సాధించాలి అని రైతులకు సూచనలు అందజేశారు. వేరుశనగ పంటకు ప్రత్యామ్నయంగా కంది ఆముదం, చిరు ధాన్యాలు సాగు చేయడం వల్ల రైతులు నష్టపోకుండా ఉంటారని తెలియజేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 17, జూలై 2025

సహకార సంఘం డైరెక్టర్ గంగాధర్‌కు సన్మానం

విశాలాంధ్ర–గోరంట్ల: బీజేపీ సీనియర్ నాయకులు స్టేట్ కౌన్సిల్ మెంబర్ పూల గంగాధర్ తనకు రాష్ట్ర ప్రభుత్వం గోరంట్ల సింగల్ విండో సొసైటీ డైరెక్టర్‌గా పదవి కల్పించినందుకు బీజేపీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, బీసీ సంక్షేమ చేనేత పరిశ్రమల శాఖ మంత్రి సవితమ్మకు, మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణకు, పెనుగొండ అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులుకి కృతజ్ఞతలు తెలిపారు. గోరంట్ల మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో గంగాధర్‌ను ఘనంగా సన్మానించారు, గంగాధర్ మాట్లాడుతూ... పార్టీ అభివృద్ధికి పాటుపడతానని వెల్లడించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి నాగరాజ్ యాదవ్ ఈశ్వర్ రెడ్డి వెంకట్రాచలం, తాగునీటి సంఘ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, శంకర్, అశ్వత్, గుంటి పల్లి చంద్ర,బాలకృష్ణ, అశోక్, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, ముంతాజ్ రామంజమ్మ పాల్గొన్నారు.

సింగల్ విండో చైర్మన్ బెల్లాల చెరువు చంద్రకు ఘన సన్మానం

విశాలాంధ్ర–గోరంట్ల: మండలంలోని పాలసముద్రం సహకార సంఘం సింగిల్ విండో చైర్ పర్సన్‌గా ఎన్నికైన బెల్లాల చెరువు చంద్రని జనసేన నాయకులు బుధవారం టీడీపీ పార్టీ కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, జిల్లా పోగ్రామింగ్ కమిటీ సభ్యుడు పి.వెంకటేష్, మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, మండల నాయకులు శ్రీనివాసులు గోవిందప్ప, రమేష్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

విశాలాంధ్ర–యాడికి: యాడికి మండల కేంద్రంలోని నెంబర్ 4 పాఠశాలలో ఉపాధ్యాయురాలు గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ప్రతిభా రాణి కి బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు స్టాంప్ రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ఈ పాఠశాల మూతపడే సమయములో ఇక్కడి వచ్చి పాఠశాల లో విద్యార్థుల సంఖ్య తో పాటు పాఠశాల వసతులు ఏర్పాటులో చాలా కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు.. అనంతరం ప్రతిభారానికి పూల హారాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్,ఉపాధ్యాయులు, రవీంద్ర, శైలజకుమారి, వరలక్ష్మీ, లక్ష్మి, పద్మావతి, రంగస్వామి రెడ్డి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

కసాపురం ఆంజన్న సన్నిధిలో రాజంపేట ఎమ్మెల్యే

విశాలాంధ్ర–గుంతకల్: కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న అన్నమయ్య జిల్లా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు స్వాగతం పలికారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర–బొమ్మనహాళ్ : రసాయన ఎరువులు, పురుగుల మందులు అధిక ధరలకు విక్రయించినా, కాలం చెల్లిన మందులు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ కర్నూల్ ఏడీఏ ఎస్. సాలురెడ్డి, విజిలెన్స్ అధికారి నరంద్రే భూపతి హెచ్చరించారు. బుధవారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలోని శ్రీ శారదా దేవి సీడ్స్ ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయాధికారి సాయికుమార్తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణంలో నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలను సకాలంలో తెప్పించాలని ఆదేశించారు. ఆధార్‌కార్డు తీసుకువచ్చిన రైతుకు ఈ పాస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువులు విక్రయించాలని సూచించారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వాలని, ధరల పట్టిక ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని తెలిపారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

విశాలాంధ్ర, పామిడి : పామిడి మండలం సొరకాయలపేట గ్రామంలో రైతులు వ్యవసాయానికి ఉపయోగించే అత్యాధునిక డ్రోన్ పరికరాన్ని బుధవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు, ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ రైతుల పొలం వద్ద డ్రోన్‌ను ఎగుర వేశారు అనంతరం గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రైతుల కోసం కూటమి ప్రభుత్వం వినూత్న రీతిలో 10 లక్షల విలువ చేసే వ్యవసాయ డ్రోన్‌ను 80 శాతం సబ్సిడీతో అందిస్తోందని.. అందరు వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ముందుగా 5 మంది రైతులు ఒక గ్రూపుగా ఏర్పడి ఈ డ్రోన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు, అలాగే త్వరలోనే రైతన్నకు అండగా నిలిచేందుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల రూపాయలు కూడా అందిస్తుందని మొదటి విడతగా అన్నదాతల అకౌంట్‌లో రూ.7 వేల రూపాయలు జమ చేయబడతాయని తెలిపారు.

వడియార్ చెరువు పూడిక తొలగింపుపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర–కణేకల్లు: రైతులకు తోడుగా కుటమి ప్రభుత్వం ఉంటుందని రైతు లేనిదే రాజ్యం లేదని రైతులకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగు తమ్ముళ్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కనేకల్ చెరువు పైన ప్రత్యేక దృష్టి పెట్టింది, యుద్ధ ప్రాతిపదిక మరమ్మత్తు పనులను తొందరగా పూర్తి చేస్తున్నారు, గత వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యానికి లోనైన కనేకల్ వడియార్ చెరువును తెలుగుదేశం తమ్ముళ్లు దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు, గత వైసీపీ పాలనలో చెరువు కట్ట బ్రిడ్జి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని చెరువుకు సంబంధించిన చిన్న చిన్న పనులను కూడా చేయించలేదని, ఐదేళ్ల వైసిపి పాలనలో చెరువులకు పలుసార్లు నీటి సరఫరా అటంకాలు చాలా ఏర్పడ్డాయని కానీ కూటమి ప్రభుత్వం పుణ్యము వలన తెలుగు తమ్ముళ్లు ఈ ఏడాది హెచ్.ఎల్.సి మరమ్మతు పనులు పూర్తి చేస్తారని.. ఎవరు ఊహించలేదని, ఇంతకుముందు షెటర్ పిల్లర్లు పనులను కూడా పూర్తి చేస్తూ షెటర్స్ దగ్గర పూడుకుపోయిన మట్టిని కూడా హిటాచిలను పెట్టి పూడిక మట్టిని తీసి వేస్తున్నారని హెచ్.ఎల్.సి నీరు వదులుతున్నారు అంటే అందరికీ సంతోషమే కదా, కూటమి ప్రభుత్వం వచ్చి రాగానే చెరువు పనులు దగ్గర ఉండి చేయిస్తున్నారు తెలుగు తమ్ముళ్లు అయిన మండల కన్వీనర్ లాలెప్ప,క్లస్టర్ ఆనందరాజులు, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ వీరి ఆధ్వర్యంలో తుంగభద్ర కాలువ పనులు తొందరగా చేస్తున్నారు, రైతు లేనిదే రాజ్యం లేదు అని రైతుల మంచి కోసమే కూటమి ప్రభుత్వము లక్ష్యమని రైతులకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా ఉంటుందని తెలుగు దేశం పార్టీ నాయకులు తెలిపారు.

కృష్ణదేవరాయుల జయంతిని అధికారికంగా ప్రకటించాలి

జాతీయ అధ్యక్షులు తిరుమల శెట్టి రెడ్డి శేఖర్

విశాలాంధ్ర–అగళి : కృష్ణ దేవరాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని రాయల్ ఆర్పీఎఫ్‌జాతీయ అధ్యక్షులు తిరుమల శెట్టి రెడ్డి శేఖర్ డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వాలు బలిజ కులస్తులను చిన్న చూపు చూస్తున్నాయని పేర్కొన్నారు. అగళి మండలం నరసింబుది గ్రామంలో బుధవారం బలిజ కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు పరిపాలించిన రాజ్యంలో ఆయన్ను గుర్తుంచుకునేలా వేడుకలు జరుపుకోవాలన్నారు. బలిజ కులస్తులతో ఓట్లు వేయించుకొని ఎన్నికల అనంతరం బలిజ కులస్తులను మరిచిపోతున్నారు ఏదో ఒక రోజు శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద వారిని తలదించుకునేలా చేస్తామన్నారు. దక్షిణ భారతదేశంలోని రాయలవారి జయంతి వేడుకలు జరుపుకుంటున్నామని అయితే ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారికంగా ప్రకటించడం లేదన్నారు అనంతరం తిరుమల శెట్టి రెడ్డి శేఖర్ ని బలిజ కులస్తులు శాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు రాయలసీమ కన్వీనర్ ఎర్రంశెట్టి రమేష్ బలిజ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

గవి మఠం దేవాలయం భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ గవిమఠం దేవాలయానికి చెందిన భూములు, స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిరిట్టింగ్ కమిటీ డివిజనల్ సభ్యులు కౌకుంట్ల రవి తెలిపారు. బుధవారం ఆయన గవి మఠం దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఆలయానికి సంబంధించి ఎన్ని ఎకరాల భూమి ఉంది ఎంతమందికి లీజుకి ఇచ్చారు. తదితర విషయాలను ఆయన అసిస్టెంట్ కమిషనర్ రాణిని అడిగి తెలుసుకున్నారు. గవి మఠానికి సంబంధించి మిగులు భూములు మరియు స్థలాలు ఏమైనా నిరుపయోగంగా ఉంటే మాదిగలకు లీజుకి ఇచ్చి జీవనోపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మీనగా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉషశ్రీ చరణ్ జన్మదిన వేడుకలు ..

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని మడకశిర రోడ్డు నందుగల వైయస్సార్ విగ్రహం దగ్గర వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఉషశ్రీ చరణ్ జన్మదిన వేడుకలను అభిమానులు పార్టీ కార్యకర్తలు ముఖ్యనాయకుల మధ్య అట్టహాసంగా జరుపుకున్నారు ,ఈ కార్యక్రమానికి వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పొగాకు రామచంద్ర, పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు, మండల కన్వీనర్ పుప్పం సుధాకరరెడ్డి,నాగలూరు బాబు,శ్రీకాంత్ సూర్యప్రకాశ్ రెడ్డి, కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సునీల్ కౌన్సిలర్లు,శ్రీరాములు, క్రిస్టప్ప, బాబు, గణపతి,శేషాద్రి,సద్దాం,ముఖ్యనాయకులు, వైశాలి జయశంకర్ రెడ్డి, మల్లి రెడ్డి, ప్రసాద్ రెడ్డి,శంకర రెడ్డి,అంజనరెడ్డి, కృష్ణారెడ్డి, మహేష్ రెడ్డి,బోయరాము, కొండలరాయుడు, నటేష్, గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, అమరేంద్ర రెడ్డి, ఎంపిటిసి నాగరాజు, నారాయణస్వామి, పిట్టా బాబు, మజ్జిగ నాగరాజు, చెన్నకేశవులు, అశ్వర్థనారాయణ, రిజ్వాన్, బాబా, మహేంద్ర, గంగప్ప అనుబంధ విభాగాల కమిటీ నాయకులు హాజరై కేక్ కట్ చేసి ఘనంగా ఉషమ్మ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

ఎరువులు పురుగుల మందుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ మండలంలో పుంగనూరు ఏడిఏ శివకుమార్, విజిలెన్స్ డిపార్ట్మెంట్ నుండి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.శివన్న, వ్యవసాయ అధికారులు ప్రసాద్, పెనుకొండ మండల వ్యవసాయ అధికారిణి కె సి చందన ఎరువులు,పురుగు మందులు, విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. మూల ధ్రువీకరణ పత్రం లేనందువలన 13.27 లక్షల విలువ కలిగిన 46 క్వింటాళ్ల విత్తన అమ్మకమును తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అలాగే మండలంలోని ఎరువులు మరియు విత్తన దుకాణదారులు ఖచ్చితంగా స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలని ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొన్న ప్రతి రైతుకు తప్పక బిల్లులు ఇవ్వాలని, స్టాక్ బోర్డు పైన స్టాక్ వివరాలు నమోదు చేయాలని, ఖచ్చితంగా స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలని, ఎరువుల రోజు వారీ అమ్మకం వివరాలను ఈపాస్ మిషన్‌లో తప్పక నమోదు చేయాలని హెచ్చరించారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

దేశం కోసం మధ్యవర్తిత్వం చేపట్టాలి

విశాలాంధ్ర–పెనుకొండ: దేశం కోసం మధ్యవర్తిత్వం 90 రోజుల కార్యక్రమ మును హైకోర్టు వారి ఆదేశాలతో మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ అయిన వాసుదేవన్, బొజ్జప్ప, రాకేష్, జడ్జిలు పాల్గొని బుధవారం ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అలానే మండల పరిషత్ కార్యాలయ భవనంలో క్యాంప్ ఏర్పాటు చేసి ప్రజలకు దేశం కోసం మధ్య వర్తిత్వం కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని చైర్మన్ వాసుదేవన్ కోరారు,

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర–బొమ్మనహాళ్ : కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభి వృద్ధి చెందుతాయని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు రవిచంద్ర సాగరఅన్నారు. బుధవారం ' శ్రీదరగట్ట గ్రామంలోసుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో వారు పాల్గొని స్థానికులకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ అనిల్, పురందర, సందీప్, ఉమేష్ పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీకి ముగ్గురు విద్యార్థినుల ఎంపిక

విశాలాంధ్ర–పెనుకొండ : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుట్టూరు, విద్యార్థినులు గత సంవత్సరం మార్చి 2025లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో ఉషశ్రీ, 577, మౌన శ్రీ 569, జాహ్నవి రాయల్ 569 మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. బుధవారం విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు నాగార్జున, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, గ్రామస్తులు అభినందించారు.

కామ్రేడ్ రామిరెడ్డి ఆశయాలు సాధిద్దాం

విశాలాంధ్ర–యాడికి : పెద్దవడుగూరు మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో బుధవారం సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో కామ్రేడ్ రామిరెడ్డి సంతాప సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ రామి రెడ్డి సీపీఐకి ఆకర్షితులై 1976 సంవత్సరంలో పార్టీ సభ్యత్వం స్వీకరించి మండలంలోని గ్రామాల్లో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని, నిత్యం ప్రజా సమస్యలు, రైతాంగ, కార్మిక కూలీల సమస్యల పైన అనేక పోరాటాలు చేసి ప్రజల మన్న లను పొందారు. 1995 సంవత్సరంలో పెద్దవ డుగూరు సర్పంచ్ ఎన్నికలలో సీపీఐ అభ్యర్థిగా ఏ పార్టీతో పొత్తు లేకుండా ప్రజాబలంతో పోటీ చేసి ఘన విజయం సాధించారు. 1995 నుండి 2000 సం? వరకు పెద్దవ డుగూరు సర్పంచ్ గా పని చేస్తూ పెద్దవడు గూరు గ్రామ అభివృద్ధికి నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తూ పెద్దవడుగూరు గ్రామపంచాయతీ. ప్రజలు మన్నలను పొందారు. మండలంలోని పెత్తందార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటంలో క్రియాశీలకం గా వ్యవహరించడంతో పెత్తందారుల కుట్ర కేసులో భాగంగా ఏడు సంవత్సరాల జైలు జీవితం కూడా గడిపారు. రామిరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, లింగన్న హుస్సేన్ పీరా, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి సిపిఐ నాయకులు రంగస్వామి, దౌలాసాబ్, నారాయణస్వామి, ఈశ్వరప్ప సుధాకర్‌రెడ్డి, సుధాకర్ గౌడ్, ఓం నారాయణ, అంజి, నాగేంద్ర శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర–గుంతకల్లు : పట్టణ ప్రజలు దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని వన్‌టౌన్ సిఐ మనోహర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈరోజు పుట్టపర్తి టౌన్ ఔట్‌లెట్స్‌లో ఐదుగురు ముఠా సభ్యులు రాడ్లు పట్టుకొని ఇంటి చెవి బీగాలు తీసుకొని ఒంటరిగా ఉన్న ఇల్లు, విల్లాస్‌లు లక్ష్యంగా చేసుకొని దొంగతనం చేయాలని ఉద్దేశంతో ఇళ్లను వెతుకుతున్నారు. ఈ గ్యాంగ్ కెమెరాలలో తారసపడడం జరిగింది కావున దయచేసి గుంతకల్ పట్టణ ప్రజలు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

మాల్యం గ్రామంలో తొలి అడుగు.. టిడిపి నాయకుల ప్రచారం

విశాలాంధ్ర–కణేకల్లు: మూడవ రోజు నిర్వహించిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ జనసేన మరియు బీజేపీ నాయకులు ఉప్పర ప్రభాకర్, శరవణగౌడ్ కురుబ సూర్య, కురుబ వంద్రా, గురుస్వామి చిన్న మాబు పవన్ ఉప్పర, ఫోటో స్టూడియో జిలాన్, డీలర్ ఆది నారాయణ డీలర్ మాజీ రేషన్ డీలర్ మారెప్ప మండల సెల్ అధ్యక్షులు ఎల్లప్ప పింజరి వన్నూరుస్వామి బోయ డీలర్ స్వామి, బోయ నాగరాజు చంద్ర, హరి, మాల్యం ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ రామన్న గొల్ల రమేష్ బూత్ కన్వీనర్లు బూత్ ఇంచార్జులు కార్యకర్తలు తదితరులు ఇందులో పాల్గొన్నారు.

22న ఉరవకొండ మండల సమావేశం

విశాలాంధ్ర–ఉరవకొండ : ఈనెల 22వ తేదీన మంగళవారం ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశం హాలులో ఎంపీపీ అధ్యక్షతన జరుగుతోందని. ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు హాజరుకావాలని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు కూడా తమ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు.

టీపీఆర్ ట్రస్ట్ తలారి పరశురాముడు అకాల మరణం బాధాకరం

విశాలాంధ్ర–గుంతకల్లు : టిపిఆర్ చారిటబుల్ ట్రస్ట్ కసాపురం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం ఆలయ వ్యవస్థాపకుడు తలారి పరశురాముడు అకాల మరణం చాలా బాధాకరమని ఆయన మరణం విషయాన్ని తెలుసుకొని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మరియు కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మరియు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి మరియు గుంతకల్లు మండల కన్వీనర్ బండారు రామన్న చౌదరి ముఖ్యమైన నాయకులు పార్టీ కార్యకర్తలు వార్డు ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పరశురాముడు పార్థివ దేహానికి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించి, వారి కుటుంబాని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు.